

# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు
బుధవారం 18 సెప్టెంబర్ 2024
6 పేజీలు



# దుర్గగుడిలో..అర్చకుల గోల్మాల్ గోవిందా..!



## ఎపిసోడ్ 2 !!

◆ శివాలయంలో ఉండాల్సిన అర్చకుడు దుర్గ గుడిలో అరాచకాలు

◆ కోట ప్రసాద్ అండతో దుర్గ గుడిలో రెచ్చిపోతున్న అర్చకుడు కార్తీక్

**విజయవాడ, సెప్టెంబర్ 17 మనం ప్రతినిధి**

గత సంవత్సరం 2023 దేవి శరన్నవరాత్రుల సమయంలో నందకిషోర్ అనే వ్యాపారవేత్తను అమ్మవారి గర్భగుడిలోకి ప్రవేశపెట్టిన ఘటన మీద గర్భగుడిలో విధులు నిర్వహించే అర్చకుడిని ఉపాలయాలకు విధులు నిర్వహించే విధంగా కేటాయించడం జరిగింది. అటువంటి అర్చకుడు మళ్లీ గర్భ గుడిలో విధులు ఎందుకు నిర్వహిస్తున్నారని మనం ప్రతినిధి తోటి అర్చకులను అడిగారు. ఆ విషయం తెలుసుకున్న ఎన్.కార్తీక్ మనం ప్రతినిధిని దుర్భాషలాడుతున్నాడనే కథనం ప్రచురించడం జరిగినది. తదుపరి మనం ప్రతినిధి ఈ అర్చకుడు పై లోతుగా విషయాలు విచారించగా ఈ అర్చకుడు శివార్చకుడు అని తెలిసింది. వివరాల్లోకి వెళితే శివార్చకుడు అమ్మవారి గర్భగుడిలోకి విధులు నిర్వహించడానికి అర్హత లేదు అని ఆగమశాస్త్రాలు తెలుపుతున్నాయి. ఈ దేవాలయంలో ఈ అర్చకుడు కాకుండా మరికొంతమంది శివార్చకులు ఉన్నప్ప టికీ వారు అందరూ కూడా దేవాలయ ప్రాంగణంలో ఉపాల యాలలో శివాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. కానీ ఎన్. కార్తీక్ అనే అర్చకుడు మాత్రం అమ్మవారి గర్భగుడిలోకి విధులు ఎలా నిర్వహిస్తున్నాడు అని లోతుగా విచారించగా ఇతనికి వైదిక కమిటీలో ముఖ్యుడు, ప్రముఖుడు అయిన కోట ప్రసాద్ అనే అర్చకుడి అండదండలతోనే అమ్మవారి గర్భగుడిలో విధులు నిర్వహించ డానికి వెళ్లినట్టు తెలుస్తుంది. ఎన్.కార్తీక్ అనే తనకు (మిగతా 2లో..



ఎన్.కార్తీక్



అర్చకుడు కోటప్రసాద్



నందకిషోర్

# మాస్ మంత్రి నిమ్మలకు జనం జేజేలు

**పాలకొల్లు, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర క్యాబినెట్ల లలో మనం నిత్యం క్లాస్ మంత్రులను చూస్తూ ఉంటాం. కానీ పేద ప్రజలలో కలిసిపోయే ఏపీలో ఒకే ఒక మాస్ మంత్రిని మొట్టమొదటిసారిగా చూస్తున్నాం. ఆయనే పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. మంత్రులు అంటే ఫైవ్ స్టార్ హోటల్స్ ఏసి రూమ్స్, ఫ్లైట్లు ప్రయాణాలు, భారీ కాన్వాయిలు అందరికీ గుర్తొస్తుంటాయి. కానీ అందుకు భిన్నంగా సామాన్య పేద ప్రజలు మధ్య కలిసిపోయే మనస్తత్వం కలవారు మంత్రి నిమ్మల అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రోడ్డు పక్కన ఉండే కాక హోటల్స్ లో టిఫిన్లు, టీలు తీసుకోవడం. రైతుగా నాగలి పట్టి, అరకదునడం, కార్మికుడిగా మారి వారి కష్టాలు తెలుసుకోవడం, సైకిల్ ఎక్కి ఇంటింటికి పేపర్లు వేసి గత ప్రభుత్వ విధానాలపై నిరసన తెలియ జేయడం, స్మశానంలో పడుకుని కాటికాపర్ల కష్టాలు తెలుసుకోవడం, వంటి సాహసోపేతమైన పనులు చేయడం ఆయనకు ఆయనే సాటి అని, అందుకే ఆయనను మాస్ ప్రజల మంత్రిగా చెప్పొచ్చని పలువురు వ్యాఖ్యానించడం విశేషం. విజయవాడ వరదల్లో జోరు వానలో సైతం లెక్కచేయ కుండా బుడమేరుగండ్లను పూడ్పించి విజయవాడ ప్రజల గుండెల్లో ఆరాధ్య దైవంగా





## స్వచ్ఛత హీ సేవ భాగస్వామ్యంతో

# స్వచ్ఛ ఆంధ్ర సాధన

- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు
- రాష్ట్ర వ్యాప్తంగా 123 పురపాలక సంఘాలు, గ్రామీణ ప్రాంతాలలో ఏకకాలంలో ప్రారంభం

**విజయవాడలో మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు**

**విజయవాడ, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర సాధనకై స్వచ్ఛత హీ సేవ 2024లో ప్రతి ఒక్కరూ భాగస్వామలు కావాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు పిలుపు ఇచ్చారు. యువత, విధ్యార్ధుల భాగస్వామ్యంతోనే ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుంతుందన్నారు. స్వచ్ఛ భారత్ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలు, జలశక్తి మంత్రిత్వ శాఖ, దేశంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైంది. విజయవాడ సింగ్ నగర్, మాకినేని బసవపున్నయ్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛత హీ సేవ 2024 ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు, విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఎ బొండా ఉమామహేశ్వరరావు, విజయవాడ మునికపాల్ కమిషనర్ ద్యానచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంధం చంద్రుడు మాట్లాడుతూ "స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత" ఇతివృత్తంగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ప్రారంభం అయ్యిందన్నారు. మహాత్ముడిని స్మరించుకుంటూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు పక్షం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలదే కీలక బాగస్వామ్యం అన్నారు. పిన్న వయస్సు నుంచే 2



# చెత్త రహిత భారతదేశం నిర్మాణం లక్ష్యంగా అందరూ భాగస్వామ్యులు కావాలి

**కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ**

**భీమవరం, సెప్టెంబర్17, మనం బ్యూరో :** మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు నిర్వహించిన "స్వచ్ఛతాహి సేవా" ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణం రాజు, తదితరులు పాల్గొన్నారు. తొలుత వివిధ పాఠశాలలు, కళాశాలలు విద్యార్థుతో ఏర్పాటు చేసిన మానవహారంలో పాల్గొని, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద రైల్వే అండర్ పాస్ పక్క రోడ్డులో చీపుర్లు చేతబట్టి చెత్తను శుభ్రం చేసి, డస్ట్ బిన్స్‌లో వేసారు. ఈ కార్యక్రమం సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచాతాహి సేవా పేరిట కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. చెత్త రహిత భారత దేశం నిర్మాణం లక్ష్యంగా అందరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు (మిగతా 2లో..

## పాలకొల్లులో డయాలసిస్ సెంటర్‌ను

# ఏర్పాటు చేయాలి

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కోరిన మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి :** అమరావతి సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు కలిశారు. ఈ మేరకు స్థానిక విలేఖర్లకు వివరాలను మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ సందర్భంగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆయనను మంత్రి రామానాయుడు కోరారు. గత టిడిపి ప్రభుత్వంలో 50 పడకల ఆసుపత్రిని వందల పడకల స్థాయికి పెంచి నూతన భవన నిర్మాణానికి రూ 12.60 కోట్లు మంజూరు జరిగిందని, ఆ పనులు వైసీపీ ప్రభుత్వంలో సవ్యంగా జరగక ఇష్టానుసారంగా చేశారని మళ్లీ ఈ పనులను రోగులు ప్రజలకు ఉపయోగపడేలా చేయిస్తున్నట్లు వివరించారు. ఈ భవనానికి రెండు అంతస్తు నిర్మాణ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రి రామానాయుడు కోరారు. ఆసుపత్రి పేరును స్థల దాత ఇమ్మిడి సత్యనారాయణ ప్రభుత్వ ఆసుపత్రిగా పేరు మార్చేలా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని వైద్యశాఖ మంత్రిని మంత్రి రామానాయుడు కోరారు.

# దుర్గగుడిలో గోల్మాల్ గోవిందా

(మొదటిపేజీ తరువాయి)

ఎటువంటి శాసనాలు, నియమాలు వర్తించవు అనే విధంగా వ్యవహరించడం విస్మయాన్ని కలిగిస్తుంది. కోటా ప్రసాద్ చెప్పిందే దుర్గ గుడిలో వేదం అని ఎన్. కార్తీక్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇలాంటి అర్చకుడు బడా వ్యాపారస్తులను గర్భగుడిలోకి తీసుకువెళ్ళటానికే ఇతనికి గర్భగుడిలో విధులు వేశారు అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక 2024 దసరా శరన్నవరాత్రులలో ఇంకా ఎంతమంది బడా వ్యాపారస్తులను గర్భగుడిలోకి తీసుకువెళ్తారో అని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకోసమే కోట ప్రసాద్ అనే అర్చకుడు కార్తీక్ ను గర్భగుడిలోకి పంపాడని తోటి అర్చకులు, ఆలయ సిబ్బంది వద్ద గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఎవరినైనా గర్భ గుడిలోకి తీసుకువెళ్లినా గాని మహా అయితే మరో కమిటీ వేస్తారు మళ్లీ ఉప ఆలయాలకు విధులు నిర్వహించే విధంగా కేటాయిస్తారు అంతే కదా అన్నట్టుగా ఎన్. కార్తీక్ ధోరణి ఉంది. దుర్గగుడిలో జరుగుతున్న అపచారాలపై దేవాలయంలో జరుగుతున్న అక్రమాల గురించి ఎందుకు విచారించడం లేదంటూ భక్తులు విమర్శిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ ఘటనలపై ఈవోని ఎందుకు ప్రశ్నించడం లేదనే విమర్శలు వెలివెత్తుతున్నాయి. ఇప్పటికైనా అమ్మవారి కృపతో శాసనసభ్యుడిగా గెలిచిన స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి మేల్కొని తగిన చర్యలు తీసుకోవాలని అమ్మవారి భక్తులు కోరుతున్నారు.

# స్వచ్ఛత హీ సేవ భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్ర సాధన

(మొదటిపేజీ తరువాయి)



స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత అలవారుచుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఎ బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన స్వచ్ఛత ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 పురపాలక సంఘాలు, అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఏకకాలంలో స్వచ్ఛత హీ సేవ ప్రారంబించారు. ఈ కార్యక్రమాలకు అయా జిల్లాలలో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు, జిల్లా పాలనాధికారులు, ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# చెత్త రహిత భారతదేశం నిర్మాణం లక్ష్యంగా అందరూ భాగస్వామ్యులు కావాలి

(మొదటిపేజీ తరువాయి)

పెద్ద ఎత్తున కార్యక్రమాల్లో పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తోడ్పడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో చెత్త వాహనాలు, తదితర యంత్ర సామాగ్రిని సమకూర్చుకోవడం జరిగిందన్నారు. చెత్త వాహనాల ద్వారా తడి చెత్త, పొడి చెత్త సేకరణ జరుగుతుందన్నారు. గతంలో మరుగుదొడ్ల నిర్మాణాలను కేంద్ర ప్రభుత్వం ఒక ఉద్యమంలా చేపట్టి లక్ష్యాలను సాధించింది అనడంలో సందేహం లేదు అన్నారు. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ ఒక్క కార్యక్రమం విజయవంతం కాదని, నేటి నుంచి చేపట్టిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమ లక్ష్యాలను నెరవేర్చాలని కోరారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సమాజం పరిశుభ్రంగా ఉంటేనే అభివృద్ధి, ఆరోగ్యం సాధ్యమన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయడం ఆరోగ్యకరమైన లక్షణం కాదని, ఇటువంటి అలవాట్ల నుండి మార్పు తెచ్చేందుకే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. పిల్లలకు కూడా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా మంచి అలవాట్లను నేర్పించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నదని తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపట్టే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు లక్ష్యాలు నూరు శాతం సాధించడానికి సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ అపరిశుభ్రంపై యజ్ఞం చేయాలన్నారు. అపరిశుభ్రత కారణంగా భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం కలుగుతుందని, రోగాలు ప్రబలుతాయి అన్నారు. పరిశుభ్రత పచ్చదనంతో రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. రోడ్లపై చెత్తను వేయకుండా మునిసిపల్ వాహనాలకు మాత్రమే చెత్తను అందించాలని సూచించారు. ఉండి శాసనసభ్యులు కనుమూరు రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మరుగుదొడ్ల కార్యక్రమం తలమానికంగా నిలిచిందన్నారు. ప్రజలలో అవగాహన ఏర్పరిచి మంచి వాతావరణం ప్రభుత్వం కల్పించాలని, తదుపరి ప్రజలు దాని ప్రజలు అనుసరిస్తారు అన్నారు. జిల్లాలోని చాలా ప్రదేశాల్లో సెప్టిక్ ట్యాంకులు క్లీన్ చేసిన అనంతరం వ్యర్థాలను పంట పొలాల్లోనికి వదులుతున్నారని, దీనికి విధి విధానాల రూపొందించి వెంటనే కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభా ముఖంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్వచ్ఛతను అలవాటు చేసుకుంటే తర్వాత స్వచ్ఛత లేకుండా మనం ఉండలేము అని ప్రతి ఒక్కరు స్వచ్ఛతను అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్పి అద్నాన్ నయిం అస్మి , జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, డి.ఎస్.పి జయసూర్య, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రరెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి డా: కె సి హెచ్ అప్పారావు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి. నాగేశ్వరరావు, , తాహసిల్దార్ రావి రాంబాబు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ఏఎంసీ మాజీ చైర్మన్ కె.నాగేశ్వరరావు, మెంటే పార్థసారథి, వేగేశన్న కృష్ణంరాజు, మెప్మా ఆర్ పి లు, డి ఎన్ ఆర్ కాలేజ్ ఎన్ సి సి విద్యార్థులు మరియు కే జి ఆర్ ఎల్ కళాశాల, డాక్టర్ సి ఎస్ ఎన్ కళాశాల, పి ఎం ఎస్ బాలికలు స్కూలు, జె ఎల్ బి బాలికల స్కూలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్ మంత్రి నిమ్మలకు జనం జేజేలు

(మొదటిపేజీ తరువాయి)

నిలవడమే కాకుండా, ప్రాణాల సైతం అవసరమైనప్పుడు లెక్కచేయకుండా చేసే దుమ్ముగల మంత్రిగా కూడా కూడా నిమ్మలే అని, ఆయనకు రాష్ట్రవ్యాప్తంగా జనం జేజేలు పలకడం విశేషమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.



## విశ్వకర్మ జయంతి వేడుకలలో మంత్రి సవితమ్మతో కలిసి పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో జరిగిన విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మతో కలిసి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం పాల్గొన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమాలలో మంత్రి సవితమ్మతో కలిసి నెట్టెం రఘురాం పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో నెట్టెం రఘురాం పాల్గొని ప్రసంగించారు.

## ఆగని అక్రమ ఇసుక తోలకాలు

### - తోలకాలపై అధికారులు నిర్లక్ష్య ధోరణి



**మైలవరం సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** స్థానిక యదేచ్ఛగా ఇసుక అక్రమ తోలకాలతో మైలవరం ఏ రహదారి చూసిన ఇసుక ట్రాక్టర్లతోనే దర్శనమిస్తున్నాయి. గత 15 రోజుల క్రితం వచ్చిన వరదలు ప్రవాహానికి వాగుల్లో ఇసుక మేట వేయడంతో ఇసుక అక్రమ రవాణా దారులకు కాసుల పంటగా మారింది. ట్రాక్టర్ ఇసుక 3000/నుండి 3500/-వరకు వసూలు చేస్తూ జేసీబీ లతో పగలు రాత్రి తేడా లేకుండా తోలకాల జరుపుతున్నారు. అధికారులకు తెలియక జరుగుతుంది అనుకుంటే పొరపాటే. ఇసుక అక్రమ రవాణా పై సంబంధిత అధికారులకు తెలియజేసిన, ఇసుక తోలకాల ఆపకుండా ఇంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం గల కారణాలు ఏమిటనేది సామాన్య ప్రజనికంలో ఎన్నో అనుమానాలు లేవనెత్తుతున్నాయి. ఇంత యదేచ్ఛగా ఏ అధికారి, రాజకీయ నాయకులు అండదండలతో ఎంత విచ్చలవిడిగా సాగిస్తున్నారనేది తెలియడం లేదు. ఇలా తోలుతున్నావారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటువంటి ఇసుక అక్రమ రవాణా తోలకాలకు అడ్డుకట్ట వేయకపోతే సామాన్యులు ఇబ్బందులు పాలవుతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ ఐ.టి విభాగంలో "ఫుల్ స్టాక్ మాస్టరీ బూట్ క్యాంపు"పై రెండు వారాల వర్క్ షాప్



**మైలవరం, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** స్థానికలకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు (సి ఎస్ఐ) ఎల్ బి.ఆర్.సి. ఈ స్టూడెంట్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో రెండు వారాల పాటు జరిగే వర్క్ షాప్‌లో "ఫుల్ స్టాక్ మాస్టరీ బూట్ క్యాంపు "అనే అంశం పై ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి భావరాజు సాయి శశాంక్ ఇన్ఫోస్టైస్ ప్రైవేట్ లిమిటెడ్ సీ.ఈ.ఓ, ముఖ్య అతిథిగా రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజులలో సాంకేతికత రోజు రోజుకి మారుతోంది. సాంకేతికత నేర్చుకోవడం కాకుండా, కొత్త సాంకేతికతను వారు స్వయంగా ఎలా అంగీకరించుకోవాలో నేను వివరిస్తాను అని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన రియల్-వర్ల్డ్ ప్రాజెక్ట్స్ ద్వారా నాణ్యతను, తగినంత పరిజ్ఞానం మరియు ప్రాక్టికల్ నైపుణ్యాలు తో వర్క్‌షాప్ నుంచి బయటకు రావడమే మా లక్ష్యం అని చెప్పారు. డీన్ అకడమిక్ %ఇ% రిలేషన్స్ ఎం.శ్రీనివాసరావు, వి.సూర్యనారాయణ, ఐ.టి విభాగాధిపతి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ చాలా కంపెనీలు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు అందిస్తున్నాయి, కానీ కొంతమంది విద్యార్థులు మాత్రమే ఇంటర్న్‌షిప్‌లు పూర్తయిన తర్వాత ప్లేస్‌మెంట్ పొందుతున్నారు. దానికి కారణం వారిలో నైపుణ్యాలు సంబంధించిన ప్రాథమిక సూత్రాలపై బలహీనత కారణంగా ప్లేస్‌మెంట్ పొందడం లేదు. అందువల్ల, ఈ పరిస్థితిని మార్చడానికి మరియు ప్రొఫెషనల్ గా ఎదుగుదల కోసం ఈ బూట్‌క్యాంప్ ఒక బలమైన పునాది ఇస్తుంది అని చెప్పారు. సి ఎస్ ఐ ఎల్.వి.ఆర్.సి స్టూడెంట్ బ్రాంచ్ ఇన్చార్జ్ ఎస్ .నాగాంజనేయులు మాట్లాడుతూ, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ యొక్క ప్రాధాన్యత మరియు పరిశ్రమలో వాడుక గురించి చెప్పారు ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్స్ గా సాంబశివరావు, రెహనా బేగం మరియు రవీంద్ర చంటి బాబు తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు




**కొత్తపేట, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి :** కొత్తపేట మండలం వాడపాలెం గ్రామ పంచాయతీలో జరిగిన స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా సత్యానందరావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అనంతరం సత్యానందరావు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్వరరావు, ఎంఈఓ హరిచంద్ర ప్రసాద్, త్సామా బాబు, బండారు బుల్లితాత, చీకట్ల అబ్బు, బండారు వీరబాబు, పప్పుల బుజ్జి, కట్టా శ్రీను, బండారు అబ్బులు, కడలి పార్థసారథి, కోలా రాంబాబు పంచాయితీ పాలకవర్గం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత




**ఆలమూరు, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి :** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండలంలోని పలువురు సర్పంచులు కొరారు. మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఆలమూరు మండలంలోని 18 గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచులు అధ్యక్షతన స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించి, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. ప్రధాని మోది ప్రవేశపెట్టిన గొప్ప పథకం స్వచ్ఛభారత్ అన్నారు. మోది స్ఫూర్తితో రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు గ్రామ పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు,అంగన్వాడి వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

◆ సిఐ సిహెచ్ విద్యాసాగర్




**ఆలమూరు, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి :** విద్యార్థిదశ నుండి చిన్నారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని రావులపాలెం సర్కిల్ రూరల్ సిఐ విద్యాసాగర్ కోరారు. మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్థానిక ఎస్సై ఎం.అశోక్ ఆధ్వర్యంలో మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు, నివారణకు అవగాహన సదస్సు నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలు, మహిళలు లైంగిక వేధింపులకు గురైతే తప్పనిసరిగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళలు, చిన్నపిల్లలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. లైంగిక వేధింపులు చేసిన వారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు ఉన్నాయని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ ఉన్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చవితి నవ రాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో లంక లితష్



**మైలవరం, సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** స్థానిక పట్టణంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాలను వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా విగ్రహాలను భక్తి శ్రద్ధలతో దర్శించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న లంక లితిష్. శివాజీ వీధిలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని సందర్శించిన లంక లితీష్ స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, అన్నదాన కార్యక్రమం నిర్వహించి రూ 5000 లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత, నాయకులు కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు



**రావులపాలెం, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి :** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బిజెపి నాయకులు మద్దింశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ ప్రధాని మోడీ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభి రామారావు, పాలూరి సత్యనందరావు, మైగాపుల గురవయ్య నాయుడు, నందం వీర వెంకట సత్యనారాయణ, ఆకుల భీమేశ్వరరావు, అంబటి కిషోర్, షేక్ రహమతుల్లా, టి.డి.పి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను సారం మంగళవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మరియు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ పాల్గొని ప్రజల వద్ద నుంచి వారు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలివస్తున్న జనం తమ సమస్యలను తెలుపుకుంటున్నారని అన్నారు. కేవలం వినతి పత్రాలు తీసుకోవడంతోనే తమ బాధ్యత తీరినట్లుగా భావించకుండా సంబంధిత అర్జీలను ఆయా శాఖలకు పంపి వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు భారీగా తరలివస్తున్నారన్నారు.



## గోల్డ్ మార్కెట్‌లో మెరిసిపోతున్న గోల్డ్ వినాయకుడు

**పాలకొల్లు, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి :** స్థానిక గోల్డ్ మార్కెట్ వద్ద ఏర్పాటుచేసిన బంగారుపు రంగు కోటింగ్ తో ఉన్న వినాయక విగ్రహం బంగారంలో మెరిసిపోతూ అందరినీ ఆకట్టుకుంటుంది. గోల్డ్ మార్కెట్‌లో బంగారు దుకాణాల వర్తకులు ఏర్పాటుచేసిన ఈ బంగార కోటింగ్ వినాయక విగ్రహాన్ని మెయిన్ రోడ్ లో వెళ్తున్న ప్రయాణికులంతా చూసి దర్శించుకుని మరీ వెళ్తున్నారు. ఈ విగ్రహం ఏర్పాట్లు పట్ల పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నేత్ర సమస్యలపై విద్యార్థులకు సెమినార్




మాంటిస్సోరి జూనియర్ కాలేజ్, విద్యార్థులకు నేత్ర సమస్యలపై డాక్టర్ వెంకట రమణ –సెమినార్

**పాలకొల్లు, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి :** మాంటిస్సోరి జూనియర్ కాలేజ్, పాలకొల్లులో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు నేత్ర సమస్యలపై అవగాహన కల్పించే ప్రత్యేక సెమినార్ నిర్వహించబడింది. ఈ సెమినార్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన నేత్ర నిపుణుడు మరియు వరల్డ్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ వెంకట రమణ గారు హాజరయ్యారు. సెమినార్‌లో డాక్టర్ వెంకట రమణ గారు విద్యార్థులకు నేత్ర సంబంధిత సమస్యలతో కూడిన విషయాలు, వాటి నివారణ విధానాలు, ముఖ్యంగా విద్యార్థులు చాలా సమయం కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు వంటి పరికరాలతో గడిపే సందర్భాల్లో వారు పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆహారపు అలవాట్లు, మంచి జీవన శైలితో నేత్ర ఆరోగ్యం మెరుగుపరుచుకోవడంపై కీలక సూచనలు అందించారు. ఈ కార్యక్రమము లో కళాశాల డైరెక్టర్ కే వి కృష్ణ వర్మ డాక్టర్ వెంకట రమణ గారి సమగ్రమైన అవగాహనతో విద్యార్థులకు నేత్ర ఆరోగ్యం గురించి ఉపయోగకరమైన విషయాలు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపి వారిని సత్కరించారు. ఈ సెమినార్ విద్యార్థులకు దైనందిన జీవితంలో నేత్ర ఆరోగ్యం పట్ల సరైన అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ప్రిన్సిపాల్ ఎస్ పి ఎస్ ప్రకాష్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమము లో ఇంచార్జ్ ఎ కీర్తన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

- స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత కలిగి ఉండాలి
- ఎంపీడీవో నాతి బుజ్జి




**ఆత్రేయపురం, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి :** స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత ఇతివృత్తంగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పరిశుభ్రతకు సంబందించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలంలో 17 గ్రామాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఈరోజు నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తామని తెలియజేసారు. అందులో భాగంగా బొబ్బర్లంక, ఆత్రేయపురం గ్రామ సర్పంచులు, గెడ్డం సుధా, నరలశెట్టి సుబ్బలక్ష్మి, ఎంపిడిఓ నాతి బుజ్జి, ఇఓపిఆర్డి డి.శ్రీనివాస్, గెడ్డం రాజు, నరాలశెట్టి వెంకన్న, పంచాయితీ కార్యదర్శులు యు.చంద్రశేఖర్, గ్రేడ్–5 పంచాయితీ కార్యదర్శులు, షేక్ షమీర్ వల్లీ, వి.హనుమ, గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ నాతి బుజ్జి మాట్లాడుతూ ఈరోజు మానవహారం, పరిశుభ్రతపై మెగా డ్రైవ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆరోగ్య సంరక్షణ సేవలు జరుపుకుంటామని, స్వచ్ఛతను మన జీవన విధానంగా మార్చుకునేలా సమష్టిగా ముందడుగు వేయవలసిన అవశ్యకత ఉన్నదని, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ఏడు వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ కార్యాక్రమం ఒక మైలురాయిగా నిలిచిపోతుందని తెలియజేసారు. పరిశుభ్రతను పెంపొందించడానికి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమములు ఎంతో దోహదపడతాయని తెలియజేసారు. మహాత్ముడి జయంతి వేళ ప్రతి సంవత్సరం అక్టోబర్ 2వ తేదీని స్వచ్ఛ భారత్ దివస్‌గా పాటిస్తున్నామని ఎంపిడిఓ నాతి బుజ్జి తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, విద్యార్ధిని, విద్యార్థులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చే ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి



**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** కోట్లాదిమంది పేదలకు ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జీలుగుమిల్లి మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు "ఉపాధ హామీ ఆవశ్యకత – భూమి వ్యవసాయ కార్మికుల స్థితిగతులపై" తరగతులను నిర్వహించారు. ఈ తరగతులకు ముఖ్యఅతిథిగాఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని నీరుగార్చే విధంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు. ఈ చట్టానికి నిధులు తగ్గించి,పనులు తగ్గించి కూలీలను,పేదలను, వ్యవసాయ కార్మికులను రోడ్డున పడేసే విధంగా చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాలను వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాది హామీ రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గత నెలలో నిర్వహించిన గ్రామసభల్లో ఉపాధి హామీ కూలీలకి పనులు లేకుండా హార్టికల్చర్, అగ్రికల్చర్ అనే పేరుతో ఉపాది హామీ చట్టాన్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని దీనివలన కోట్లాదిమంది గ్రామీణ పేదలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో పేదల పక్షాన ఐక్య ఉద్యమాల చేయడానికి ఈ రాజకీయ తరగతులు ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ రానున్న కాలంలో అటవీ, అసైన్డ్,సీలింగ్ భూ సమస్యల పైన పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు ఈ రాజకీయ తరగతులు ఉత్తేజాన్నిచ్చాయని తెలిపారు. ఈ తరగతులకు జిల్లా అధ్యక్షులు జీవరత్నం అధ్యక్షత వహించగా తామా ముత్యాలమ్మ,రాజమండ్రి డానియేల్,ఉడత వెంకటేష్, కారం దుర్గ,అందుగుల ప్రభాకర్ నాయకత్వం వహించారు.

# ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

**దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ముదినేపల్లి మండల ఎన్డీఏ నాయకులు**

**ముదినేపల్లి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** ముదినేపల్లి గ్రామం ఎన్డీఏ కార్యాలయం నందు కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ఆదేశాలతో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 74 వ జన్మదిన వేడుకలు ఎన్డీఏ నాయకులు అందరూ కలిసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే మన భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెడుతున్నటువంటి నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని కరోనా లాంటి క్లిష్ట సమయంలో నరేంద్ర మోడీ ముందు చూపుతో ఎన్నో కోట్ల మంది ప్రాణాలను కాపాడి మన దేశ ప్రజల యొక్క జీవిత ప్రమాణాలను మెరుగుపరుస్తూ విరామం లేకుండా తన విధిని నిర్వహిస్తున్న నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు మరియు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు చౌదరి, జనసేన మండల అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు బిజెపి మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పొత్తుమిల్లి ప్రసాద్ మేలిమి చిట్టిబాబు పసుపులేటి నరసింహారావు భుజంగా నరసింహారావు నీలం



మల్లేశ్వరరావు అడుసుమిల్లి సాయి కారుమూరి వెంకటేశ్వరరావు మీసాల సత్యనారాయణ కంతేటి రామకృష్ణ కొల్లిపర నాగరాజు కొత్తపల్లి వెంకటరాజు జనసేన నాయకులు మోతేపల్లి హనుమ జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ తెలుగుదేశం నాయకులు బొంగు రవి, చక్రధర్ రావు, ఈడే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన చొరవతో వీధిలైట్లు



**గొల్లప్రోలు, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** జనసేన పార్టీ నాయకుల కృషితో గొల్లప్రోలు నగర పంచాయతీకి వీధిలైట్లు మంజూరయ్యాయి. నగర పంచాయతీ పరిధిలో గడచిన కొన్ని నెలలుగా వీధిలైట్లు నిర్వీర్యం కావడంతో అంధకారంతో ప్రజలు తీవ్రెక్కట్లకు గురవుతున్న విషయం తెలిసిందే. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలైన సూరంపేట, జగనన్న కాలనీ, అరుంధతి పేట,పాపయ్య చావిడి వీధి ఈబీసీ కాలనీ, గాంధీనగర్,దేవీ నగరం లాంటి ప్రాంతాలలో ప్రజలు ఇటీవల ముంపు బారిన పడి లైక్ లేక నరకయాత్న అనుభవించిన విషయం అందరికీ తెలిసిందే.. ఈ నేపథ్యంలో వీధిలైట్లు ఏర్పాటుకు జనసేన పార్టీ నాయకులు కడారి తమ్మయ్య నాయుడు,బస్సా చిట్టిబాబు తదితరులు విశేషంగా కృషి చేశారు. పట్టణ పరిధిలో అన్ని వీధుల్లో తక్కువ ధరకే నాణ్యమైన ఎల్ఈడి లైట్లు ఏర్పాటుకు అధికారుల ద్వారా చర్యలు చేపట్టారు. గతంలో నాసిరకం ఎల్ఈడీ లైట్లు అధిక ధరకు కొనుగోలు చేసినట్లు చూపించి ప్రజాధనాన్ని పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది. అయితే జన సైనికులు ప్రస్తుతం నాణ్యతతో కూడిన లైట్లు తక్కువ ధరకు కొనుగోలు చేయించి నగర పంచాయతీకి ఖర్చులు తగ్గేలా చేశారు. గొల్లప్రోలు పట్టణానికి నాణ్యమైన ఎల్ఈడీ లైట్లు ఏర్పాట్లు అవుతున్నట్లు తెలియదు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నగర పంచాయతీ కమిషనర్ రవి కుమార్ లైట్లు పరిశీలించి నాణ్యతగా ఉన్నాయంటూ కితాబిచ్చారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు పట్టణానికి లైట్లు రావడానికి విశేషంగా కృషి చేసిన జనసైనికులను ఆయన అభినందించారు.

# గతేడాది 98 శాతం మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారు

**గాంధీనగర్, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** గతేడాది 98 శాతం మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారని, ఇది మిరప పంటలకు సమర్థవంతమైన చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ వెల్లడించింది. దక్షిణాదిలోని మిరప మార్కెట్‌లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57 శాతం మంది రైతులు 15–35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ వెల్లడించింది. మిరప పంటలో 15–25 రోజుల దశలో గ్రాసియాను పిచికారీ చేస్తే తామర పురుగు (త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది. రైతుల్లో 71 శాతం మంది గత సంవత్సరం రెండు సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ అగ్రోవెట్ గ్రాసియాను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో–టు–బ్రాండ్ అని ఇది పునరుద్ఘాటిస్తుందని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె అన్నారు.



# శ్రీరామ్ నగర్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో 3000 మందికి మహా అన్నదానం





**జగ్గంపేట, సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** స్థానిక శ్రీరామ్ నగర్ లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపానికి జి స్నేహలత విగ్రహాన్ని అందించగా నవరాత్రులు విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించడంతోపాటు విఘ్నేశ్వర యాగం కూడా చేయడం జరిగింది. మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా 3000 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ హాజరై విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 18వ తేదీ బుధవారం వైభవంగా నిమజ్జనోత్సవం కూడా జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. లడ్డు

**హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

వేలంపాటలో 5 లడ్డూలను 18 వేల రూపాయలకు చేజిక్కించుకున్న భక్తులు ఈ అన్నదాన కార్యక్రమానికి శ్రీ సాయి గేమింగ్ వారు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పిలా మహేష్, మారిసెట్టి రాధా, బొండాడ రాజేష్, గెద్దమూరి బాబ్జి, జీను సత్తిబాబు, బోండా శ్రీనివాస్, పిలా మణికంఠ, జగదీష్ కమిటీ సభ్యులు గట్టేటి రాజు, బొడ్డు రాజు, కోసూరి మని, మిట్టు శ్రీరామ్ నగర్ గణేష్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ






**జగ్గంపేట, సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించి పారిశుధ్య సిబ్బందికి యూనిఫామ్ లు అందించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. వైస్ ఎంపీపీ కోరుపల్లి నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం విధి విధానాలు సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు 15 రోజులపాటు ఏ విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి అనేదానిపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఈ స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమాన్ని కరపత్రాలు ముద్రించి ప్రతి ఇంటికి సచివాలయ సిబ్బంది అందజేయాలని గ్రామాల్లో మురుగునీటి కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాలపైన బహిరంగ మలమూత్ర విసర్జన పైన అవగాహన కల్పించి స్వచ్ఛభారత్ దినోత్సవం ప్రజల భాగస్వామ్యంతో వేడుకగా జరగాలన్నారు. శ్రమదానాలు కూడా నిర్వహించి ప్రతి ప్రాంతాన్ని శుభ్రపరిచి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, వమ్మి రఘురాం, ఎంపీడీవో, సర్పంచులు, ఎంపీటీసీలు, సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, జగ్గంపేట పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పోషకాహారంపై ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ క్రమశిక్షణతో మెలగాలి

- ఎంపీడీవో సంఘాని వెంకటేశ్వరరావు



**పాలకొల్లు, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి :** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చింతపర్రు సచివాలయం హై స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో మరియు డి వర్మింగ్ డే కార్యక్రమం గ్రామ సర్పంచ్ గుమ్మపు పెద్ది రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంఘానీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. అలాగే స్వచ్ఛత సేవా కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత తెలియజేశారు. సిడిపిఓ సిహెచ్ ఇందిర పోషకాహారం ప్రాముఖ్యత వివరించారు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు ఆల్బెండజోల్ మాత్రల ప్రాముఖ్యత నులిపురుగులు వలన వచ్చే నష్టాల్ని. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగాధర్ శర్మ.సచివాలయం కార్యదర్శి శివరామకృష్ణ .ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవేణి. హెడ్మాస్టర్ ఎస్ రామచంద్రమూర్తి .వార్డ్ మెంబర్ వి వి సత్తిబాబు. వీఆర్వో మండెల నరసింహారావు. హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ వి ఎన్ మూర్తి .మహిళా పోలీస్ విమల .వైద్య సిబ్బంది. సచివాలయం సిబ్బంది. అంగన్వాడీ సిబ్బంది. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అపుస్మా తూ.గో.జిల్లా సారథులు

**తాళ్లపూడి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అపుస్మ); సర్వసభ్య సమావేశంలో జిల్లా కమిటీ; బాధ్యతలను స్వీకరించింది. రాజమండ్రి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా అపుస్మ అధ్యక్షులుగా కళ్యాణ్ రెడ్డి (ధవళేశ్వరం), పేరిచర్ల రామకృష్ణరాజు ధర్మవరం స్వర్ణభారతి హైస్కూల్ ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా సురేష్ (రాజమండ్రి) ఎన్నికయ్యారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ; ముఖ్య అతిథిగా; హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు. రాష్ట్ర నలుమూలల నుండి వివిధ విద్యా సంస్థల నిర్వాహకులు ఈ కార్యక్రమానికి; హాజరయ్యారు.



# హెరిటేజ్ డైరీని సందర్శించిన మంత్రి సుభాష్



**కె.గంగవరం, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** కె.గంగవరం మండలం యండగండి గ్రామంలో హెరిటేజ్ డైరీ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ సందర్శించారు.డైరీ సిబ్బంది మంత్రికి ఘన స్వాగతం పలికారు డైరీలో ఉద్యోగులుతను కార్మికులతో మాట్లాడి డైరీ ప్రొడక్ట్స్ తయారయ్యే విధానాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలోని డైరీ ఉద్యోగులు గ్రామ పెద్దలు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్ష మెటీరియల్స్ పంపిణీ



**కె.గంగవరం, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** కె గంగవరం మండలం లోని 25 ప్రైమరీ పాఠశాలలలోని నవోదయ ప్రవేశ పరీక్ష కు ప్రిపేర్ అయ్యే 70 మంది విద్యార్థులకు,2 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలాలు,2యుపి స్కూల్ లోని ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్ష రాసే 25 మంది విద్యార్థులకు 20,000 రూపాయలు విలువ చేసే మెటీరియల్స్ ను ఉచితంగా సత్య స్కాన్ కాకినాడ అధినేత కాదా వెంకటరమణ అందచేసిన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల ద్వారా ఎంపిక కాబడిన విద్యార్థులకు ?12000 స్కాలర్ షిప్ వస్తుంది,నవోదయ స్కూల్ లో ప్రవేశం పొందుటకు ఈ బుక్స్ ఉపయోగపడతాయి అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎంపి పంపన నాగమణి సుబ్బారావు, కుందూరు సర్పంచ్ పంపన సత్యానందం, గ్రామ పెద్దలు పల్లా చినబాబు, వనచర్ల శ్రీనివాసు, తాడి హరి కృష్ణ, పామర్తి బాబీ, జగతా రమణ, బత్తుల అప్పారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు యులు పిల్లి శ్రీనివాస్ ,సీనియర్ మాస్టారు పుల్లయ్య ,దాసరి శ్రీను,పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత




**తాళ్లపూడి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత అని జిల్లా పంచాయతీ అధికారి మరియు తాళ్లపూడి మండల ప్రత్యేకాధికారి రాంబాబు అన్నారు. ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రకటించిన స్వచ్ఛత హి పక్షోత్సవాలు కార్యక్రమం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా చేయటం, తద్వారా మంచి ఆరోగ్యానికి శ్రీకారం చుట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తాళ్లపూడిలో పంచాయతి అద్వర్యంలో హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. తాళ్లపూడి బస్టాండ్‌లో మానవహారం చేపట్టి పరి శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రత్యేక ఆధికారితో పాటు ఎంపీడీఓ రమణ, తాళ్లపూడి పంచాయతీ కార్యదర్శి ఆశా ఆలేఖ్య ఐ.కె.పి ఏ.పి.ఎం రోజ్ మాణిక్యం, సిబ్బంది అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాడు జడ్పీహెచ్‌లో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ



**చందర్లపాడు, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** మండలంలోని చింతలపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17న స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించారని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఖాసిం, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, బాలాజీ, జాన్ మియా మరియు గ్రామ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు విరివిగాపాల్గొన్నారు.

# ప్రజలందరికీ ఇల్లు మన భాధ్యత

**మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర**






**జగ్గయ్యపేట సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణం,ఉక్కు కళా వేదిక లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ మనకు చిన్నప్పటి నుంచి మన పెద్ద లు చెప్పున్నట్లు గా ఉంటాడటానికి ఇల్లు, తినడానికి ఆహారం, కట్టుకోడానికి బట్టలు అందించడం మన ప్రభుత్వ భాధ్యత అని, ఇంకా కొన్ని లక్షల మంది ప్రజల కుటుంబాలు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారని వారందరికీ ఇల్లు అందించాలనే ఉద్దేశమే ఈ ప్రధాన మంత్రి ఆవాస యోజన కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. సచివాలయం సిబ్బంది అందరూ ఎవరైతే పేద ప్రజలు ఇల్లు లేక ఇంకా ఇబ్బంది పడుతున్నారో వారిని గుర్తించి వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇల్లు మంజూరు చేయించాలని రానున్న రెండు సంవత్సరాల కాలంలో దేశ వ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మంది పేద ప్రజలకు ఇల్లు ఇవ్వడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇలాంటి ప్రభుత్వంలో భాగస్వామ్యం అవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పుసాల పుల్లారావు, నకిరికంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, కర్లపాటి జోజి, గింజుపల్లి వెంకటరావు, సీనియర్ నాయకులు మైనేని రాధ,మున్సిపల్ కమిషనర్ రామ్మోహన రావు,అధికారులు, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దాచారం గుండేటి వాగు వద్ద రహదారి మరమ్మతులు



**కుక్కునూరు, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** ఇటీవలే గోదావరి వరదలు సంభవించిన కారణంగా కుక్కునూరు నుండి దాచారం ప్రధాన రహదారి మధ్యలో గుండెటి వాగుపైన ఉన్న కాంక్రీటు అప్రోచు ఇరువైపులా రెండు సార్లు వచ్చిన భారీ వరదకు మట్టి కొట్టుకుపోయి భారీ గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు అంత సుమారు రెండు కిలోమీటర్లు మేర ఒంద్రు పోసినందున గత రెండు నెలలుగా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని కూటమి నాయకులు తెలుసుకొని మంగళవారం నాడు దానిని తొలగించే కార్యక్రమం చేపట్టారు. వాగు గుండా వచ్చిన వాహనాలు, బాటసారులు, అందరికి చుట్టూ తిరిగి ఏడు కిలోమీటర్లు అదనంగా రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కూటమి నాయకులు జేసీబీలతో రోడ్డు శుభ్రం చేయడం ప్రారంభించారు. అనంతరం వాగు కి ఇరువైపుల కాంక్రిట్ పనులకు

## కూటమి నాయకులు ఆధ్వర్యంలో రహదారి పనులు ప్రారంభం

జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ కొబ్బరికాయ కొట్టి సిమెంట్ పనులు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ , టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వెంకటరమణ, జనసేన ఉపాధ్యాక్షులు మంత్రి గోపాలకృష్ణ, మోదుంపురపు వెంకన్నబాబు బొల్లి కృష్ణ,దాచారం పంచాయితీ సర్పంచు రామకృష్ణ టీడీపీ కుకునూర్ మండల తెలుగు యువత అంగిరేకుల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# జై గణేష్ ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎంపీ వంగా గీత





**గొల్లప్రోలు, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** గణపతి నవరాత్రులను పురస్కరించుకొని కాకినాడ మాజీ ఎంపీ పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథం ఆ పార్టీ శ్రేణులతో మంగళవారం పిఠాపురం మెయిన్ రోడ్ లో కొలువుదీరిన జై గణేష్ స్వామివారిని నిర్దర్శించుకున్నారు అంతక ముందు జై గణేష్ఆలయ ప్రధానపండితులుమాజీ ఎంపీగీతకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి విశిష్ట పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విచ్చేసినటువంటి వైయస్సార్ పార్టీ శ్రేణులకు స్వామివారి తీర్థప్రసాదాలు ఆలయ పండితులు అందించారు ఈ సందర్భంగా కాకినాడ మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వంగా గీతా విశ్వనాథం జై గణేష్ స్వామివారిని గురించి ఇలా ప్రసంగించారు పిఠాపురం రాజా కోట సమీపం మెయిన్ రోడ్ లో కొలువుతీరినటువంటి జైగణేష్ స్వామివారు మహిమాన్వితులని మనస్ఫూర్తిగా స్వామివారిని ప్రార్థిస్తే కోడిని కోర్కెలు తీర్చి మనసు ప్రశాంతత ఏర్పడుతుందని పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథం తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ అభిమానులు వంగా గీతా మిత్ర మండల సభ్యులు పలువురు కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74వ జన్మదినోత్సవ వేడుకలను జగ్గయ్యపేటలో ఘనంగా నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకి పండ్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రపుల్ల శ్రీకాంత్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా వారోత్సవాలు పేరిట వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు కీసర రాంబాబు, పట్టణ సభ్యత్వాలప్రముఖ్ యాంపొంగు రాజా, పట్టణ సహ ప్రముఖ్ వేదాసుబ్రహ్మణ్యం, జగ్గయ్యపేట రూరల్ మండల్ సభ్యత్వాల ప్రముఖ్ దండు సుబ్బరాజు, జగ్గయ్యపేట మండల సహప్రముఖ్ పళ్ళ శాంతారావు, జగ్గయ్యపేట రూరల్ మండల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు పాత కోటి కళావతి, నందిగామ రూరల్ మండలం సభ్యత్వాల ఇంచార్జ్ మేడూరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు పసుపులేటి శ్రీకృష్ణ న్యాయవాది శ్రావణ్, చెడే జనార్ధన్ సరస్వతీ దంపతులు బిజెపి పట్టణ యువ నాయకులు షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ర్యాలీ నిర్వహణ




**కాత్రేనికోన, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "స్వచ్ఛత హి సేవ" సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీవో చలం అన్నారు కాత్రేనికోన. మండల కేంద్రమైన కాత్రేనికోన నడవపల్లి లలో స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా కాత్రేనికోన, నడవపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ లు జి వి సుధాకర్ దొమ్మేటి పల్లవి వెంకటరావు పంచాయతీ సెక్రటరీ, శ్రీనివాస్ అమలాపురపు సురేష్ సమక్షంలో కార్యక్రమం నిర్వహించటం జరిగినది. మాజీ జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరావు, మండల స్థాయి అధికారులు గ్రామ పంచాయతీ పాలక వర్గం , వార్డ్ నెంబర్ గ్రంధి నానాజీ, తెలుగుదేశం గ్రామ కమిటీగువ్వల సత్తిబాబు జి రామ్మోహన్రావు బొమ్మిడి మల్లేష్ పోలవరపు వెంకన్న పాకలపాటి వర్మ జనసేన భీమాల సూరిబాబు సచివాలయ సిబ్బంది, అంగన్ వాడి కార్యకర్తలు, డ్వాక్రా యానిమేటర్స్, హెల్త్ సిబ్బంది మరియు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# పీసీఓఎస్ నిర్వాహణకు సహజసిద్ధ చిట్కాలు



**గాంధీనగర్, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** మహిళల్లో పీసీఓఎస్;లక్షణాలను నిర్వహించడంలో సహాయపడటానికి, అనుభవజ్ఞులైన పోషకాహార నిపుణులు, వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి, అవసరమైన పోషకాలను అందించే బాదం, ఆకుకూరలు, పప్పులు, తృణధాన్యాల వంటి సహజ ఆహారాలను చేర్చడం, మొత్తం శరీర పనితీరు, శ్రేయస్సును మెరుగుపరిచే సమతుల్య, పరిశుభ్రమైన ఆహారాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పే ఆచరణాత్మక సలహాలను పంచుకున్నారు. 'తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఫుడ్స్‌పై దృష్టి పెట్టండి. పిసిఓఎస్‌ను నిర్వహించడానికి పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, గింజలు, బాదం వంటి గింజలు వంటి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాలను ఎంచుకోవడం చాలా అవసరం.; కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్స్ యొక్క బ్లడ్ షుగర్ ప్రభావాన్ని తగ్గించడంలో;బాదం,;కీలక పాత్ర పోషిస్తుంది. మీ రోజువారీ ఆహారంలో కొన్ని బాదంపప్పులను చేర్చడం వల్ల బ్లడ్ షుగర్‌ను నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా బరువు నిర్వహణకు మద్దతు ఇస్తుంది. ఎల్డీఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇవన్నీ పీసీఓఎస్ లక్షణాలను తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి' అని సూచించారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి వినాయక నిమజ్జనం



**తాళ్లపూడి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి వినాయక కమిటి అద్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు; ముగింపు సందర్భంగా అత్యంత ఘనంగా భారీ ఊరేగింపు చేపట్టారు. వినాయక నిమజ్జనంలో భాగంగా గణపతి విగ్రహాన్ని ప్రత్యేక ఆకర్షణ కలిగిన రథాన్ని ఏర్పాటు చేశారు. ఊరంతా ఐక్యమై కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ఈ గణపతి ర్యాలిలో ప్రజలు పెద్దలు, పిల్లలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాణా సంచాలు , బుట్ట బొమ్మలు, తిన్మార్లు, డిజెలతో పుర విధుల్లో ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. శుక్రవారం భక్తులకు భారీ అన్న సంతర్పణ ఏర్పాటు చెయ్యనున్నట్లు అంతా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కమిటి సభ్యులు కోరారు.

# అపరిశుభ్రత కారణంగా పిల్లల శరీరంలోకి నులిపురుగులు చేరుతాయి

• సెక్టార్ సూపర్వైజర్ మోహనరాణి



**పోడూరు, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** పాలకొల్లు ప్రాజెక్టు, పోడూరు మండలం పోడూరు సెక్టార్, ఆనందపేట అంగనవాడి కేంద్రంలో మంగళవారం సెక్టార్ సూపర్వైజర్ కె మోహనరాణి ఆధ్వర్యంలో పౌష్టికాహారం మాసోత్సవాల కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సెక్టార్ సూపర్వైజర్ మోహనరాణి, అంగన్వాడీ కార్యకర్తలు ఆర్ రాజకుమారి, సిహెచ్ కనకదుర్గ, ఏఎన్ఎం బిధనజ్యోతి, ఆశా కార్యకర్తలు,గర్భవతుల యొక్క గృహములను సందర్శించి వారు తీసుకునే ఆహారం, అలాగే ఆరోగ్య విషయంలో జాగ్రత్తలను గురించి వివరించి అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందించే బాలసంజీవని కిట్టును తీసుకుని ఉపయోగించుకుని పాలు గుడ్లు ఆకుకూరలు, కూరగాయలు చేపలు మాంసం వంటి పోషక ఆహారం తీసుకోవాలని తెలియజేశారు, అలాగే ఎప్పటికప్పుడు బరువు ఎత్తును దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తదనంతరం తూర్పుపాలెం 12 నెంబరు అంగన్వాడీ కేంద్రంలో ఎన్ డి డి జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించి, అపరిశుభ్రత కారణంగా పిల్లల శరీరంలోకి నులిపురుగులు చేరతాయని వీటి కారణంగా పిల్లలు రక్తహీనతకు లోనవుతారని తెలియజేసి నులిపురుగుల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ యస్ సరిత, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్




**తాళ్లపూడి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** జరగనున్న ఎమ్మెల్సి ఎన్నికల నేపథ్యంలో తాళ్లపూడిలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు పూర్తి అయింది. తాళ్లపూడి పరస పద్మ రాజారావు జిల్లా పరిషత్ హై స్కూల్లో మొదటి గదిని టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంగా తీసుకోవడం జరిగిందని,; మొత్తం 41 మంది టీచర్ ఓటర్లుగా నమోదు అయ్యారని తాళ్లపూడి మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ వెల్లడించారు. ఆయన తో మండల సహాయ గణాంక అధికారి జోడాల వేంకటేశ్వర్రావు వున్నారు

# విజయవాడ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డ్ అందుకున్న విజయశ్రీ



**చందర్లపాడు, సెప్టెంబర్ 17. మనం న్యూస్ :** చందర్లపాడు వార్డు మహిళా సమాచార కార్యదర్శిగా నిధులు నిర్వహిస్తున్న విజయశ్రీని మంగళవారం కమిషనర్ కార్యాలయంలో ,విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు రివార్డుతో ఘనంగా సత్కరించారు. సైబర్ సోల్జర్ సిటిజన్ యాప్ ద్వారా సైబర్ నేరాలను ఎలా అరికట్టాలో వెయ్యి మందికి పైగా పౌరులకు అవగాహన కల్పించడంలో అద్భుతమైన కృషి చేసినందుకుగాను విజయశ్రీ కి ఈ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ డిసిపి మహేశ్వర రాజు, డిసిపి గౌతమి శాలిని, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలుడికి 29 వేల ఆర్థిక సాయం



**తాళ్లపూడి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** మండల ఏ.ఎస్.ఓ జోడాల వెంకటేశ్వరరావు రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో చిడిపి గ్రామంలోని క్యాన్సర్ తో బాధపడుతున్న బట్టు; రాజ్ వర్ధన్ కు వైద్య ఖర్చుల నిమిత్తం దాతల సహాయం తో 29,000 రూపాయలు అందించడం జరిగింది.; ఈ కార్యక్రమంలో జొడాల వెంకటేశ్వరరావు రమాదేవి, టీచర్ మోహన్, ఆర్.ఎం.పి డాక్టర్ వెంకటేశ్వర్లు, దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధి ప్రత్తిపాటి అబెద్నెగో, కిషోర్,అర్చన, దమయంతి, నికిత తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని వి ఎస్ పి క్వార్టర్స్‌లో గల శ్రీ భూ సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళవారం వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. జగ్గయ్యపేట పట్టణం తొర్రకుంట పాలెం కు చెందిన పి శ్రీనివాసరావు దంపతులు వారి కుమారులు పి నరేష్ దంపతులచే సుబ్రమణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుబ్రహ్మణ్యేశ్వరునికి పంచామృత అభిషేకం అనంతరం కళ్యాణ మహోత్సవాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉద్యోగ ప్రముఖులు వి ఆంజనేయులు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



**సేరేపాలెం, సెప్టెంబర్ 17, మనం ప్రతినిధి :** మొగల్తూరు మండలం సేరేపాలెం గ్రామపంచాయతీ నందు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామ సర్పంచ్ తణుకుల మునీశ్వర రావు ఆధ్వర్యంలో గ్రామలోని వార్డు మెంబర్లు, ఉపాధి హామీ పథకం లబ్ధిదారులు, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, స్కూలు విద్యార్థులు సచివాలయ సిబ్బంది, మరియు పంచాయతీ సిబ్బంది, రాజకీయ నాయకులు, పంచాయతీ కార్యదర్శి ఎం సేవకిషోర్ హాజరైనారు. మండల లెవెల్ ఆఫీసర్గా ఇవోపిఆర్డి ఎం.నవీన్ కిరణ్ హాజరైనారు. వీరందరూ కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం నిర్వహించడమైనది.

## పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన



**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** స్వచ్ఛత–హి–సేవ,స్వభావ స్వచ్ఛత – సంస్కార స్వచ్ఛత కార్యక్రమంపైన జీలుగుమిల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, గ్రామస్తులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోర్స పోశమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత–హి–సేవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.పరిసరాల పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ కృష్ణ ప్రసాద్, సర్పంచ్ చిర్రి జగదాంబ, ఎం.ఈ.ఓ కె.శ్రీనివాస్,జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము,టౌన్ అధ్యక్షులు కోలా మధు,గ్రామపంచాయతీ కార్యదర్శి పి.అశోక్,మాజీ ఉపసర్పంచ్ కొప్పుల సత్యనారాయణ,కుమ్మర టోనీ,పలు శాఖల అధికారులు,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు లక్ష రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులు పంపిణీ



**తాళ్లపూడి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** వరదల కారణంగా విజయవాడలోని సింగ్ నగర్ అంబాపురం ప్రాంతాలలో నిరాశ్రయులైన కొంతమందికి గజ్జరం సీయోను ప్రార్థన మందిరం వారు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మండలంలోని గజ్జరం గ్రామంలో సీయోను ప్రార్థన మందిరం; దైవజనులు ఎన్ విజయ శేఖర్ ఆధ్వర్యంలో ఎన్ ప్రతాప్ కుమార్ మరియు టి రాజేష్, జి. రిచర్డ్; ద్వారా విజయవాడ వరద బాధితులైన వారికి దేవుని ప్రేమ అనే కార్యక్రమం ద్వారా సుమారు రెండు విడతలలో లక్ష రూపాయల విలువగల నిత్యవసర సరుకులను; అందించడం జరిగింది. సింగ్ నగర్ మరియు అంబాపురం ప్రజలకు ఈ సహాయం అందించుటలో; సీయోను సంఘ సభ్యులు, గ్రామస్తులు, తాడిపూడి పాస్టర్ ప్రిన్స్ మరియు ప్రక్కిలంక పాస్టర్ ప్రమోద్; సహకరించడం జరిగింది.



## డొక్కా సీతమ్మ క్యాంటీన్లో భోజనాల పంపిణీ



**జగ్గంపేట, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** కాకినాడజిల్లా జగ్గంపేట జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. జగ్గంపేటలోని మెయిన్ రోడ్ పాత పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన డొక్కా సీతమ్మ క్యాంటీన్లో మంగళవారం మధ్యాహ్నం నిరుపేదలకు ఉచితంగా భోజనాలు పంపిణీ చేశారు. సుమారు 200 మంది పాల్గొని భోజనాలను స్వీకరించారు. జనసేన సైనికులు భోజనాలను స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు,రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, సత్తి సోమరాజు, మొగిలి గంగాధర్, వేణుగోపాల్,కాయల మణికంఠ, సత్యంశెట్టి గణేష్, సూరపురెడ్డి నరేష్, రేవూరి శ్రీనివాస్ బచ్చల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పేకాట రాయుళ్లు అరెస్ట్



**ఆలమూరు, సెప్టెంబర్ 17 మనం ప్రతినిధి :** గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన సంఘటన ఆలమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. ఎస్సై ఎం.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన ఆలమూరు శివారు పంట పొలాల్లో ముగ్గురు వ్యక్తులు పేకాడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడిచేసి రెడ్ హ్యాండెడ్ గా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారివద్ద నుంచి రూ. 2420/- నగదు, ప్లేయింగ్ కార్డ్ లు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వరద బాధితులకు అక్షయపాత్ర (స్వచ్ఛంద సంస్థ) సహాయం



**మైలవరం, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రోత్సాహంతో అక్షయపాత్ర అను స్వచ్ఛంద సంస్థ వారు మండలం కుంటముక్కల గ్రామంలో సుమారుగా 1500 రూపాయల ఖరీదు గల నిత్యవసర సరుకులు వరద బాధితులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్, ఎంపీటీసీ సంది పాము జయలక్ష్మి, సుఖవాసి శ్రీహరి, వంగూరు కుమారి (సర్పంచ్) , కెనడి, లంక నాగేశ్వరరావు, మన్నం నాగేశ్వరరావు, గోళ్ళ శ్రీనివాసరావు, విఆర్ఓ రాజేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు వేడుకలు



**వేలేరుపాడు, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ74వ పుట్టిన రోజు వేడుకలను మేడేపల్లి గ్రామంలోని బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఓలేటి. నాగదుర్గ అనిల్ (బాలకృష్ణ) నివాసంలో కూటమి నాయకులు,కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వేలేరుపాడు బీజేపీ మండల అధ్యక్షులు ములకలపల్లి. నరసింహరావు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం మన నరేంద్ర మోదీ నే అని,వరుసగా మూడు సార్లు దేశ ప్రధాని చరిత్ర సృష్టించిన అనితర సాధ్యుడుఅని దేశాన్ని అన్ని రంగాల్లో ముందుంచి ప్రపంచంలో భారత దేశానికి ఒక ప్రత్యేక స్థానాన్ని తీసుకువచ్చిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి ఓలేటి నాగదుర్గ అనిల్, సారె బాబ్జి ,కూటమి నాయకులు చాపర్ల శ్రీను, గణేశుల. అది నారాయణ, కొవ్వాల. క్రాంతి ,శ్రీను,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోనాయపాలెంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం



**చందర్లపాడు, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** కోనాయపాలెం గ్రామంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు గ్రామ కూడలిలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేసి పరిశుభ్రత మరియు స్వచ్ఛత పైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు డివిఎల్.నారాయణ, గ్రామ సర్పంచ్ మార్కపూడి వెంకట రావమ్మ, ఎంపీటీసీ సభ్యులు గుత్తికొండ కల్పన, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మార్కపూడి జానుకోటయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య బధిరుల పాఠశాలలో ఆద్యా జన్మదినం సందర్భంగా దుప్పట్లు పంపిణీ




**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** ప్రముఖ వ్యాపారవేత్త, అన్నపూర్ణ ఏజెన్సీస్ అధినేత నూలు నరసింహారావు, ధనలక్ష్మీ దంపతులు మంగళవారం హనుమాన్ జంక్షన్‌లోని ఆదిత్య బధిరుల పాఠశాలలోని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. తన మనుమరాలు చిరంజీవి ఆధ్యా (సుధీర్, ప్రత్యూష దంపతుల కుమార్తె) 2వ పుట్టినరోజు సందర్భంగా ఆదిత్య పాఠశాలలోని విద్యార్థులకు ఈ ఏర్పాట్లు చేసినట్లు నరసింహారావు తెలిపారు. ఆదిత్య పాఠశాలలో ఆధ్యా పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి సుజిని, ఆదిత్య ప్రిన్సిపాల్ ఆకుల వెంకట రమణ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నవ రాత్రుల సందర్భంగా విరాళం అందజేసిన లంక లితష్..



**మైలవరం, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** స్థానిక పట్టణం దేవుని చెరువులోని ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాలను వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా విగ్రహాలను భక్తి శ్రద్ధలతో దర్శించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న లంక లితిష్. దేవుని చెరువులోని రవీంద్ర ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని సందర్శించిన లంక లితీష్ స్థానిక నాయకులుతొ కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, రూ.5000 లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత, నాయకులు కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి నంది అవార్డు పొందిన కమ్మిలి మూర్తి కి అభినందనలు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** సామాజిక సేవకు ప్రతిరూపంగా నిలచి జాతీయ స్థాయిలో నంది అవార్డు అందుకున్న కమ్మిలి వీర వెంకట సూర్యనారాయణమూర్తిని అతని స్నేహితులు పలువురు మంగళవారం కమ్మిలిని నూతన శాలువాతో సన్మానించి సత్కరించారు. చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవటం ఆనందంగా ఉందని సన్మానం చేసిన స్నేహితులు కొలుసు రాజు, కోలుసు ఇంద్ర ప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు.